# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 02 ఫిబ్రవరి, 2025 | పేజీలు : 08


## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

ఎమ్మెల్యే
గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, బీజేపీ బీహార్ లో ఎన్నికల కోసమే బడ్జెట్ కేటాయింపులు చేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎద్దేవా చేశారు. శనివారం భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మీడియాతో మాట్లాడారు. తెలుగు మహిళ అయిన నిర్మలా సీతరామన్ కేంద్రంలో వరుసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశ పెట్టిందని, తెలుగు వారి కోడలు అయి ఉండి కూడా నిర్మలమ్మ తెలంగాణపై ప్రేమ చూపలేదని అన్నారు. తెలంగాణకు ఎన్నికల సమయంలో ప్రధాని, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.ముఖ్యంగా రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాలమూరు రంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టు జాతీయ హోదా, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఉన్నదని బీజేపీ వివక్ష చూపడం సరికాదన్నారు.



### కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే

# ప్రజలు నమ్మరు

**పరకాల శాసనసభ్యుడు**
**రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**ప్రజాపక్షం/పరకాల:** సోషల్ మీడియా సెంటర్ ద్వారా ఫేక్ న్యూస్ క్రియేట్ చేసి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అంచలవారిగా ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తూ, అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. ప్రజలు ఫామ్ హౌస్ పాలన గడిల పాలన కోరుకోవడం లేదని ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకుంటున్నారని, తమ ప్రభుత్వ పాలనను చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని తెలిపారు.అర్హత ఉన్న ప్రతి వర్గానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని, గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని వారికి మాట్లాడే అర్హత లేదన్నారు. బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా సెంటర్లు పెట్టి ఫేక్ న్యూస్ క్రియేట్ చేసి ప్రచారం చేస్తున్నారని, వారి మోసపూరిత మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి రాలేదని, ప్రతిపక్ష నేతగా ఏడాది నుండి అసెంబ్లీ చూడలేదని, దళితుడిని సీఎం చేస్తానని మాట తప్పారని, కెసిఆర్ కుమార్తె కవితపై ఇప్పుడు మరో లిక్కర్ ఆరోపణలు రావడంతో వారి అంశాలు పక్క దారి పట్టించేలా మాట్లాడుతున్నారని అన్నారు. కుటుంబ కలహాలతో రైతు ఆత్మహత్య చేసుకుంటే,మా ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు అని, టిఆర్ఎస్ నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శించే నైతిహా హక్కు లేదన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత కెసిఆర్ కుటుంబం దేశాన్ని విడిచి పారిపోయే పరిస్థితి అని, కెసిఆర్ కుటుంబం ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూని చేసిందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు డబ్బులు ఇచ్చి నిలబెట్టిన ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారని, కెసిఆర్ కుటుంబ పార్టీని బొందపెట్టడం ఖాయమన్నారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో 16 సీట్లు వస్తాయని ప్రచారం చేసుకున్నారని, కనీసం ఒక్క సీటు కూడా గెలవకపోవడం,7 స్థానాల్లో డిపాజిట్లు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు.

### ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలకు

# కట్టుదిట్టమైన ఏర్పాట్లు



రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి
సుదర్శన్‌రెడ్డి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం ఎమ్మెల్సీ ఎన్నికలపై దృశ్యమాధ్యమ సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 3 నుండి 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. ఎన్నికలు నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీక షెడ్యూల్ విడుదల కావడం జరిగిందన్నారు. అన్ని జిల్లాలో ఎన్నికల నియమావళి కట్టుదిష్టంగా అమలు చేయాలని, 24 గంటలు, 48 గంటలు 72 గంటలకు తీసుకోవాల్సిన చర్యలపై నివేధిక అందించాలన్నారు. నామినేషన్ల స్వీకరణ 10 వరకు ఉండగా 11 పరిశీలన, 13న విత్‌డ్రా, 27న పోలింగ్ ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణకు తుది ఓటరు జాబితా రూపొందించాలన, దరఖాస్తుల్ని ఫిబ్రవరి 7 లోగా పరిశీలించాలన్నారు. ఎక్కడ ఎలాంటి ఆలస్యం చేయొద్దని, పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులును కల్పించాలన్నారు. ఎన్నికల నిర్వాహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నియమనిబంధనల ప్రకారం జారీ చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతేఊ జిల్లా లోని 12 మండలాల పరిధలో 921 మంది ఓటర్లు ఉన్నారని, ఎన్నికల ప్రవర్తనా నియమావలిని అనుసరించి నిబంధనలను పకడ్బందిగా అమలు చేస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎఎస్‌పి పండారి చేతన్ నితిన్, జడ్ సిఈవో మధురీషా, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు సుహాసిని, హనుమాన్‌నాయక్, ఆర్‌డిఓ గోపీరాం, డీఏఓ రామారావునాయక్ పాల్గొన్నారు.

# కనుల పండువగా మార్కండేయ జయంతి

వరంగల్ మేయర్ గుండు సుధారాణి దంపతులు
ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** మార్కండేయ జయంతి వేడుకలు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కనుల పండుగ కొనసాగాయి. మార్కండేయ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని పలు మండల కేంద్రాల్లో మార్కండేయ చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మశాలి కులస్తులు. హసన్పర్తి లో మార్కండేయ దేవస్థాన కమిటీ, పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను స్థానిక మార్కండేయ దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించగా, వరంగల్ మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు ముఖ్యఅతిథిగా హాజరై మార్కండేయునికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేయర్ దంపతులను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించగా, అన్నదాన కార్యక్రమాన్ని ప్రభాకర్ ప్రారంభించారు. అలాగే పద్మశాలి కులస్తులు పెద్ద ఎత్తున హోమం, పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మార్కండేయు న్ని మనసారా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంతా అఖిల భారత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, ప్రధాన కార్యదర్శి కేదాశి వెంకన్న, రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రశాంత్, మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఉపాధ్యక్షులు వెంగళ వేణుగోపాల్, నల్ల సత్యనారాయణ,పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు కేదాసి రాకేష్, ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, మార్కండేయ దేవస్థానం కమిటీ అధ్యక్షులు సత్కూరి సంతోష్ కుమార్, శ్రీనివాస్, పరపతి సంఘం అధ్యక్షులు చేరాల రవీందర్, గడ్డం సత్యనారాయణ, కనుకుంట్ల ప్రశాంత్, భరత్ కుమార్, బిట్ల వెంకటేశ్వర్, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.



# ఏజెన్సీలో అక్రమ నిర్మాణాలు నిలుపుదల చేయాలి

### గోండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు రేగ గణేష్



**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** ఏజెన్సీలో అక్రమ నిర్మాణాలు నిలుపుదల చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు రేగ గణేష్ అన్నారు. శనివారం వెంకటాపురం మండలం కొమరం భీమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనితి వెంకటకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు రేగ గణేష్ పాల్గొని ఏజెన్సీలో 1/70, 1/59 పెసా చట్టాలకు విరుద్ధంగా వెంకటాపురం మండలంలో 68 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో గిరిజనేతరులు వ్యాపార నిమిత్తం అక్రమంగా భారీగా నిర్మాణాలు చేస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు ఏజెన్సీలో చట్టాలకు విరుద్ధంగా నిర్మాణాలకు ఎలా పర్మిషన్ ఇచ్చారని ఆయన మండిపడ్డారు. అదేవిధంగా వెంకటాపురం మండలంలో చట్టాలకు విరుద్ధంగా గ్రావెల్ ఇసుక తోలకాలు విచ్చలవిడిగా జరగడానికి రెవెన్యూ అధికారుల హస్తం ఉందని ఆయన ఆరోపించారు. ఏజెన్సీలో చట్టాలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలు బహుళ అంతస్తులపై ఎల్‌టిఆర్ కేసులు నమోదు చేయాలని, 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములలో గిరిజనేతరులు అక్రమ బహుళ అంతస్తులు నిర్మిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టి 145 సెక్షన్ నమోదు చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీ చట్టాల మీద అవగాహన లేని అధికారుల వల్లనే ఏజెన్సీలో చట్టాలు అమలు కావడం లేదని అన్నారు. ఏజెన్సీలో ఉద్యోగం చేస్తున్న రెవెన్యూ, ఎంపిఓ, గ్రామ పంచాయతీ అధికారులకు, ఐటిడిఏ పిఓ చొరవ తీసుకొని ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని ఆయన అన్నారు. అక్రమ నిర్మాణాలు బహుళ అంతస్తులపై ఎల్‌టిఆర్ కేసులు నమోదు చేసే వరకు ఉద్యమం ఉదృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రేగ గణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కణితి వెంకట కృష్ణ, సోడి వీరస్వామి, రేగ రమేష్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పథకం సాధించిన కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఇటీవల హైదరాబాద్ ఉప్పల్ కేకేఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ వారు రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 24 జిల్లాల నుంచి సుమారు 580 మంది విద్యార్థులు హాజరయ్యారు. వరంగల్ జిల్లా కరీమాబాద్ ప్రాంతంలోని కివి హైస్కూల్ విద్యర్థులు ఫైట్, అ టాస్ విభాగంలో బంగారు, వెండి పతకాలు సా ధించారు. వీరిలో జమన్ జ్యోతి లలిత్‌కుమార్ బం గారు పతకం, సౌతకారి వరుణ్ వెండి పతకం, మాటేటి యోజిత్ వెండి పతకం సాధించారు. వీరి ని పాఠశాల ప్రిన్సిపాల్ దాసి సతీష్‌మూర్తి, వైస్ ప్రి న్సిపాల్ అన్నదేవర ప్రవీణ్‌కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసి రజిని, కిక్ బాక్సింగ్ కోచ్‌బండారి సం తోష్,రణదీర్‌విద్యార్థులు,కోచ్‌లనుఅభినందించారు.

## ఐక్యపోరాటాలతోనే హక్కుల సాధన

### ఎంఆర్‌పిఎస్ మండలాధ్యక్షుడు మనోజ్‌కుమార్



**ప్రజాపక్షం / వేలేరు :** ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ నేతృత్వంలో అణగారిన వర్గాలైన బడుగుబలహీన వర్గాలకు న్యాయం జరిగిందని ఎంఆర్‌పిఎస్ వేలేరు మండల అధ్యక్షుడు హనుమకొండ మనోజ్‌కుమార్ అన్నారు. శనివారం వేలేరు మండలకేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఎంఎస్‌పి వేలేరు మండల అధ్యక్షుడు కనుకం రాజయ్య ఆధ్వర్యంలో లక్ష డప్పులు,వేల గొంతుకలు పోస్టరు ఆవిష్కరణలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంఆర్‌పిఎస్ ఆవిర్భవించి దాదాపుగా 30సంవత్సరాల కాలంలో ఎంతో మంది అణగారిన బడుగుబలహీన వర్గాలకు ఆరోగ్యశ్రీ, ఒంటరి మహిళలకు,వితంతువులకు,వికలాంగకులకు పెన్షన్ సౌకర్యం వస్తుందంటే కేవలం మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుధీర్ఘ పోరాటాలతోనే పోరాటాలతోనే సాధ్యమైందని గుర్తు చేశారు నేడు మాదిగ,మాదిగ ఉపకులాల వర్గీకరణకు సుప్రీం కోర్టు అంగీకరించిన సంధర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేశంలో ఎవ్వరూ వర్గీకరణ చేయక ముందే ఎస్‌సీ వర్గీకరణ చేస్తానని చెప్పి వర్గీకరణ చేయకుండా మాలలకు అనుగుణంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తున్న సంధర్భంగా ఈనెల ఫిబ్రవరి 7న హైదరాబద్‌లో జరిగే లక్ష డప్పులు,వేల గొంతుకల మహాయుద్ధభేరిని విజవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండలఅధ్యక్షుడు మనోజ్‌కుమార్, ఎంఎస్‌పి మండలఅధ్యక్షుడు కనుకం రాజయ్య, బట్టు ధర్మేందర్,కనుకం సాంబరాజు, హ రీష్, జోగు మల్లయ్య, దిలీప్, బుజేందర్ ,రాజయ్య , రాకేష్, కొంరయ్య, నవీన్, మోతె మనోజ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామికి మాజీ ఎమ్మెల్యే పూజలు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** నగరంలోని బట్టల బజారులోని బాలానగర శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారి బ్రహ్మోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరైన ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

### గీతాంజలి హైస్కూల్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించినటు పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఒకరోజు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుల వలె పిల్లలకు పాఠాలు బోధించారు. విద్యార్థులు తమ అనుభవాలను తెలుపుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఆదర్శమని, విద్యార్థులకు పాఠాలు నేర్పించడం వెనక ఉపాధ్యాయుల ఎంతో కృషి ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గోన్న గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో మంది భావిభారత పౌరులను తీర్చిదిద్ది, విద్యార్థుల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకాలుగా ఉండే ఉపాధ్యాయ వృత్తి ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించిన తీరును కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఈఓగా ఎండి షిఫా మెహవిన్, ఎంఈఓ గా పూజిత, చైర్మన్ గా ఆయేషా, ప్రిన్సిపల్ గా అక్షిత రెడ్డి, సుమారు 60 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. విద్యార్థులు, తల్లి దండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.

## మృతుని కుటుంబానికి పగడాల పరామర్శ

**ప్రజాపక్షం/దామెర:** మండలంలోని కొగిల్వాయి గ్రామానికి చెందిన రేగుల శ్రీనివాస్ ఇటీవల మృతిచెందగా శనివారం బీజేపీ రాష్ట్ర నాయకులు,పరకాల నియోజక వర్గ కాంటెస్టెడ్ అభ్యర్థిడాక్టర్ పగడాల కాళీప్రసాద్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందించారు.బీజేపీ మండలాధ్యక్షుడు వేల్పుల రాజ్‌కుమార్, మండల నాయకులు జంగిలి నాగరాజు, సూర చందర్, చుక్క మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ కాలనీ అభివృద్ధికి సహకరిస్తాం: డాక్టర్ రమేష్




**ప్రజాపక్షం /నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని మార్కండేయ కాలనీ అభివృద్ధికి సహకరిస్తామని డాక్టర్ మార్త రమేష్ హామి ఇచ్చారు. పద్మశాలీల ఆరాధ్య దైవం మార్కండేయుని జయంతి సందర్భంగా నర్సంపేట మార్కండేయ కాలనీలో కాలనీవాసులకు అధ్యక్షులు పెండెం శివానంద్ ఆధ్వర్యంలో మార్కండేయులు చిత్రపటం, వంశవృక్షాన్ని డాక్టర్ మార్త రమేష్ వితరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ భక్త మార్కండేయడి లాంటి మహనీయుడి జయంతి వేడుకలను కులబాంధవుల సమక్షంలో జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. మార్కండేయ కాలనీ సొంత నిధులతో కాలనీ అభివృద్ధి చేసుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. మార్కండేయ కాలనీ ప్రతిష్టించే మార్కండేయుని దేవాలయానికి తన వంతు సహాయం ఉంటుందని డాక్టర్ మార్త రమేష్ అన్నారు. కుల బాంధవులు ఐక్యతగా ఉంటే రానున్న స్థానిక ఎన్నికల్లో విజయం సాధించచ్చని అన్నారు. తె లంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అసోసియేట్ అధ్యక్షులు దుస్స శి వశంకర్, రాష్ట్ర కార్యదర్శి వలపదాసు శ్యామ్, మార్కండేయ కాలనీ కార్యదర్శి సుభాష్, యువజన సంఘం కార్యదర్శి పర్ష శ్రీధర్, తె లంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తక్కలపల్లి ఉమా, సర్వాపురం కార్యదర్శి సిరిమల్లె నరేందర్, పాషికంటి రమేష్, గొల్లపల్లి మల్లేశం, మార్త మహాలక్ష్మి తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## కెయు నూతన రిజిస్ట్రార్‌ను కలిసిన పార్ట్ టైం అధ్యాపకులు



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కాకతీయ యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్ గా పదవి భాద్యతలు చేపట్టిన ఆచార్య రాంచంద్రం ను మర్యాద పూర్వకంగా శనివారం కలిసి శాలువా పులా గుచ్ఛం ఇచ్చి కేయు పార్ట్ టైం అధ్యాపకుల సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు సోల్తి కిరణ్ గౌడ్, జనరల్ సెక్రటరీ డాక్టర్ నాగేశ్వర్ రావు, సుమంత్, మోహన్ శ్రీకాంత్ యాదవ్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, శ్యాసుందర్ చారి,రవీందర్,రజినీకాంత్,డాక్టర్ జి. మాణిక్యరావు, డాక్టర్ పి. శ్రీనివాస్ డాక్టర్ వై .ప్రభాకర్, సోమలింగం లక్ష్మ ణ్, సీనియర్ పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు ఇనగంటి రమేష్ బిందుశ్రీల రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, ప్యాక్స్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, మల్లూరు దేవస్థానం చైర్మన్ నూతిలకంటి ముకుందం, నర్సింహసాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షులు నూనె లింగయ్య, ఎస్‌టి సెల్ మండల ప్రధాన కార్యదర్శి కెక్కం జగదీష్, యూత్ నాయకులు గౌని రమేష్, ముప్పారాపు సందీప్, పార్టీ నాయకులు సోమన్న, కొమురయ్య, మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

# లక్షడప్పులు-వెయ్యిగొంతుల కరపత్రాల ఆవిష్కరణ

### ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ



**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ హాజరై కరపత్రవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏబిసిడి వర్గీకరణ కోసం లక్ష డప్పులు వెయ్యి గొంతుల సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమనికి ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే సభకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల నాయకులు అందరూ దళిత బిడ్డలందరూ ఈ సభకు ప్రతి ఒక్కరు డప్పు చేత పట్టుకొని అధిక సంఖ్యలో ఈ సభను ప్రపంచం తిలకించేలా సర్కారు దిగివచ్చి వర్గీకరణను అమలు చేసే విధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. లక్ష డప్పులు వేల గొంతుకల సభ సందర్భంగా మాజీ ఎంపీటీసీల మండల ఫోరమ్ అధ్యక్షులు సంగి రవి తన వంతు 50 డప్పులు కొనిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సంగీ రవికి ఎమ్మార్పీఎస్ మండల నాయకులు శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో ఏవైఎస్ జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రేణుకుంట్ల సంపత్ మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు కన్నూరి సారయ్య మాదిగ, అక్కల రాజయ్య, ఎమ్మార్పీఎస్ మండల ప్రధానకార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు బోయిని కిష్టయ్య మాదిగ, ఎంఎస్పి మండల ప్రధానకార్యదర్శి అంబాల సారయ్య మాదిగ, మండల ఉపాధ్యక్షలు అక్కల భద్రయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు మచ్చ సరోత్తమ్ మాదిగ, వెలిశాల గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని శ్రీకాంత్ మాదిగ, నాయకులు బోయిని రజినీకాంత్ మాదిగ, సిరికొండ సాంబయ్య మాదిగ, అంబాల మూగయ్య మాదిగ, అంబాల మధునయ్య మాదిగ, ఇల్లందుల సుమన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## 12న మానుకోట బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** ఈనెల 12న మానుకోట బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ ముహూర్తం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ సమక్షంలో కమిటీ సభ్యులతో కలిసి వేద మూర్తులు తాటిపాముల నర్సింహమూర్తి ఖరారు చేశారు. ఈ మేరకు ఉదయం 5గంటల నుంచి ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయని, 5గంటలకు జలాభిషేకం, స్థలశుద్ధి, గోపూజ, హోమం, బోనాల సమర్పణ, బలిపూజ జరుగుతాయని నర్సింహమూర్తి తెలిపారు. మహబూబాబాద్ ప్రజలు భక్తిశ్రద్ధలతో పూలో పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్‌పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, పట్టణ ప్రముఖులు పర్కాల శ్రీనివాసరెడ్డి, బి.అజయ్‌సారథిరెడ్డి, మాలె నాగేశ్వరావు, ఎడ్ల రమేష పిల్ల సుధాకర్, ఆకుల హరిప్రసాద్, చిట్యాల జనార్ధన్, శ్యామ్, ప్రవీణ్, అనుమాండ్ల వెంకటేశ్వర్లు, నిమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పెంటర్ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి



**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** కార్పెంటర్ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కార్పెంటర్ సంఘం జిల్లా నాయకులు కట్ల నర్సింహాచారి అన్నారు. వెంకటాపురం మండల కేంద్రంలో స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ ఆవరణలో కార్పెంటర్ యూనియన్ మండల కమిటీ సమావేశం ముదపాక వీరబ్రహ్మాచారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కార్పెంటర్ జిల్లా నాయకులు కట్ల నర్సింహా చారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ రాష్ట్రంలో కార్పెంటర్ కార్మికులు పనులు లేక చాలా ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు. అంతేకాకుండా ఈ కార్మికులకు ప్రభుత్వం రాయితీపై లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఇబ్బందులు కలిగించవద్దని కోరారు. వెంకటాపురం మండల కేంద్రంలో టింబర్ డిపో ఏర్పాటు చేసి వీరికి పని కల్పించి వీరి కుటుంబాలని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్పెంటర్ కార్మికులు రామాచారి, శ్రీను, శివ, నాగాచారి, తదితరులు పాల్గొన్నారు.

# జయదేవ్‌ను సస్పెండ్ చేయాలి

### బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఏసిజిఈ జిల్లా సైన్స్ అధికారిగా పని చేస్తూ పరీక్షల్లో చూచి రాతలను ప్రోత్సహిస్తూ అక్రమంగా డిప్యూటేషన్లు పదోన్నతులు ఇప్పిస్తూ అవినీతికి పాల్పడుతున్న అప్పని జయదేవ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని బహుజన సమాజ్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ శర్మ డిమాండ్ చేశారు. విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని తన జేబు సంస్థగా భావిస్తూ లంచాలకు మరిగిన ఇతని అక్రమాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తాను పనిచేయాల్సిన పాఠశాలలో విద్యార్థులు సబ్జెక్టు కొరతను ఎదుర్కొంటున్న పాఠాలు చెప్పడం తన స్థాయి కాదన్నట్లు ప్రవర్తిస్తున్న జయదేవ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఇతని అక్రమాలను ప్రశ్నిస్తున్న సంఘాలను బ్లాక్ మెయిల్ చేస్తూ తన పబ్బం గడుపుకోవాలని ప్రయత్నించడం సిగ్గు చేటన్నారు. పరీక్షలు, పదోన్నతులు, డిప్యూటేషన్లు, బదిలీలలో దళారీ పాత్ర పోషిస్తూ, ఆర్థిక అరాచకత్వానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన జయదేవ్‌పై ఉన్నతాధికారులు శాఖపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విద్యాశాఖలో అవినీతి అక్రమాలను అరికట్టకపోతే బహుజన విద్యార్థి సంఘాల సంయుక్త కార్యాచరణతో భవిష్యత్తు పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కొలుపుల శ్రీధర్, కర్నె ఈశ్వర్, బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సాయినాథ్, రమేష్, జగన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# లక్షల డప్పులు వేల గొంతులు

### మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దళితరత్న కళ్ళేపెల్లి ప్రణయ్ దీప్

**ప్రజాపక్షం / నర్సంపేట :** మాదిగ ఆకాంక్షను చాటే అందుకే లక్షల డప్పులు వేల గొంతులు అనే కార్యక్రమని నిర్వహిస్తున్నట్లు మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు దళితరత్న కళ్ళేపెల్లి ప్రణయ్ దీప్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ఎమ్మార్పీఎస్ నగర కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ శనివారం ఆవిష్కరణ చేశారు. పోస్టర్ ఆవిష్కరణ అనంతరం నిర్వహించిన సమావేశం కొలకలూరి నిరంజన్ అధ్యక్షతన నిర్వహించాగా కల్లేపెల్లి ప్రణయ్ దీప్, తడుగుల విజయ్‌లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమం 30 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా ఉద్య మ నేపథ్యం దండోరా దళపతి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో కొనసాగుతుందని, సామాజిక ఉద్యమం సాంస్కృతిక ఉద్యమంగా రూపాంతరం నేడు మాదిగల ఆకాంక్షను చాటే లక్షల డబ్బులు వేల ఉద్యోగ నోటిఫికేషన్ లో వర్గీకరణను విస్తరింప చేస్తామని అవసరమైతే ఆర్డినెన్సును తీసుకొస్తా అని మాటిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉంటే తాము రోడ్ ఎక్కే పరిస్థితి వచ్చేది కాదని వారన్నారు. నిరసనలో భాగమే మాదిగ హక్కులను కాపాడుకోవడం లక్షల డప్పులు వేల గొంతులు సాంస్కృతిక ఉద్యమాన్ని తీసుకోవడం జరిగిందని. చలో హైదరాబాద్ ఫిబ్రవరి 7న విజయవంతం చేయాలని, దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల నుండి లక్షలాదిగా.డప్పు.లతో మాదిగ జాతి ప్రజలు స్వచ్ఛందంగా. కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతం సిద్ధూ మాదిగ, అలువాల హరీష్, మునిగే యాకూబ్ , మాదాసిబాబు, గుండేటివీరేశం, సాంబయ్య, నారాయణ, మునిగే యాకూబ్ ,మాదాసి బాబు తదితరులు పాల్గొన్నారు.



## సోమశేఖర్‌కు మ్యాథమెటిక్స్‌లో డాక్టరేట్



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ లోని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థి చిల్లర సోమశేఖర్ మ్యాథమెటిక్స్‌లో "డాక్టరేట్ పొందారు. ఎస్టడీ ఆఫ్ సమ్ మ్యాథమెటికల్ మోడల్స్ ఇన్ మల్టి ఇకలాజికల్ సిస్టమ్స్" అనే అంశం పై ప్రొఫెసర్ బి హరిప్రసాద్ సమక్షంలో పి.హెచ్.డి పూర్తి చేసారు.ఈ సంధర్భంగా చిల్లర సోమశేఖర్ ను చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ ఛాన్స్‌లర్ సి.హెచ్ పురుషోత్తం రెడ్డి, రిజిస్ట్రార్ రవీందర్ రెడ్డి అభినందించారు.

## మండల ప్రత్యేకాధికారికి ఘనంగా వీడ్కోలు



**ప్రజాపక్షం/ఆత్మకూరు:** హౌసింగ్ బోర్డు ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తూ ఆత్మకూరు ప్రత్యేకాధికారిగా విధులు నిర్వహించిన దోర్నాల రాజేందర్‌కు అధికారులు, ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారిగా దోర్నాల రాజేందర్ 41 ఏళ్లు విధులు నిర్వహించిన అనంతరం పదవీ విరమణ పురస్కరించుకొని ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దారు జగన్మోహన్‌రెడ్డి, ఏపీఓ రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులంతా దోర్నాల రాజేందర్ లలిత దంపతులను ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగంలో చేరినప్పటి నుంచి పట్టుదల క్రమశిక్షణతో విధులు నిర్వహించిన ఏ ఉద్యోగికైనా పదవీ విరమణ తప్పనిసరి అన్నారు. ప్రజలకు అంకితభావంతో అందించిన సేవలే చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. 41 ఏళ్లు అధికారిగా బాధ్యతలు నిర్వహించడం రాజేందర్ చేసుకున్న అదృష్టం అన్నారు. ఆత్మకూరు మండలానికి ఎనలేని సేవలందించిన ప్రత్యేకత తీసుకొని వచ్చారన్నారు. ఉద్యోగులందరూ రాజేందర్‌ను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓ, తహసీల్దారు కార్యాలయ సిబ్బంది పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## హేమాచలున్ని దర్శించుకున్న ఐటిడిఎ పిఓ



**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా మంగపేట మండలంలో మల్లూరు గుట్టపైన స్వయంభుగా వెలసిన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు హేమాచల శ్రీలక్ష్మి నృసింహాస్వామి చుంచులక్ష్మి ఆదిలక్ష్మీ అమ్మవార్లను ఏటూరునాగారం ఐటిడిఎ పిఓ చిత్రమిశ్రా బంధువులతో ఆయన దర్శనం చేసుకున్నారు. ముందుగా ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయ అర్చకులు పిఓకు వారి పేరు మీద స్వామివారికి అర్చనలు చేసి స్వామివారి విశిష్టత గుట్ట మహిమలు చింతమని జలపాతం గురించి వివరించి ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు శేష వస్త్రాలు అందజేశారు. వీరి వెంట ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బలమైన బిసి గొంతులకు మద్దతుగా నిలవాలి

## సైకిల్ యాత్ర విరామసభలో పలువురు బీసీ నాయకులు




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** బి.సి ల విముక్తి కోసం త్యాగాలు చేసే బలమైన గొంతులకు బి.సి సమాజం అండగా నిలవాలని, సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా దక్కాలంటే రాజ్యాధికారంతోనే సాధ్యమని బి.సి రైటర్స్ వింగ్ చైర్మన్ చింతం ప్రవీణ్ కుమార్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల సాధనతో పాటు కామారెడ్డి డిక్లరేషన్ అమలు డిమాండ్ చేస్తూ గత 14 రోజులుగా కొనసాగుతున్న బి.సి ఆజాధి సైకిల్ యాత్ర విరామ సభకు వారు హాజరై మాట్లాడారు. జనవరి 19 న జనగామ జిల్లా ఖిలాశపూర్ లో ప్రారంభమైన బి.సి సైకిల్ యాత్ర శనివారం వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ కోటలో విరామం ప్రకటించారు. సైకిల్ యాత్రకు నాయకత్వం వహిస్తున్న బి.సి ఉద్యమకారులు బత్తుల సిద్దేశ్వర్లు, చాపర్తి కుమార్ లు మాట్లాడుతూ బృందం చట్టసభల్లో బి.సి రిజర్వేషన్ల కోసం గత పార్లమెంటు ఎన్నికల ముందు 400 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ఖిలాశాపూర్ లో విరామం ప్రకటించామని, అక్కడ నుండి ప్రారంభమైన సైకిల్ యాత్ర చారిత్రక ఖిలా వరంగల్ కోటలో విరామం ప్రకటించామని అన్నారు. గతంలో స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కోసం ఆమరణ నిరహార దీక్ష చేసామని, బి.సి. ఉద్యమానికి ఊపిరిలాగ నిలుస్తున్న బలమైన గొంతులకు బి.సి లు మద్దతుగా నిలవాల్సిన బాధ్యత వుందని అన్నారు. ఒకనాడు బహుజన రాజ్యం కోసం కాన్షీరాం, మారోజు వీరన్నలు బలమైన గొంతులుగా ఉన్నారని, ప్రస్తుతం తెలంగాణలో బి.సి ల తరుపున బలమైన గొంతుగా ముందుకు వస్తున్న తీన్మార్ మల్లన్నకు బి.సి సమాజం అండగా నిలవాలని అన్నారు. ఇడబ్లూఎస్ రిజర్వేషన్ల వల్ల బహుజన సమాజానికి తీరని అన్యాయం జరుగుతుందని, ఇ డబ్లూ ఎస్ రిజర్వేషన్లను తీసుకొచ్చిన బిజెపి ప్రభుత్వాన్ని, అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం స్థానిక సంస్థల్లో బి.సి లు ఎక్కువ సీట్లు గెలిచేందుకు హనుమకొండ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 2 న జరుగు బి.సి రాజకీయ యుద్ధ బేరిలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. సైకిల్ యాత్రలో పాల్గొన్న పర్వత సతీష్, కొంగర నరహరి, కె విజయ్ కుమార్, బత్తుల రాంనర్సయ్య, చింతలగారి వెంకటస్వామి, గుంటుక నవ్య, కోట్ల వాసుదేవ్, పిట్టల వెంకటేష్, గునిగంటి విష్ణువర్ధన్, కౌటం రవికుమార్, తదండ్ల రంజిత్, బరుబట్ల రవి, కొయ్యాడ రాజేష్, చెరుపల్లి సునీల్, తొడేటి సుధాకర్, సన్నగల్ల జహంగీర్ లకు మెమొంటోలు ఇచ్చి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా బి.సి జాక్ చైర్మన్ సూరం రవీందర్, బి.సి ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ కొంగ వీరాస్వామి, గీసుగొండ మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు భీమగాని సౌజన్య, బి.సి ఐక్య సంఘర్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఏదునూరి రాజమౌళి, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, తీన్మార్ మల్లన్న టీం నాయకులు మాధం నరేష్, బి.సి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ బుసిగొండ ఓంకార్, వివిధ సంఘాల నాయకులు చిలువేరు రాంచందర్, సూరం నిరంజన్, సింగారపు అరుణ, డాక్టర్ కొనతం కృష్ణ, పెండల సంపత్, జంగిలి శ్రీనివాస్, పరుషరాములు, అవ్వారు వేణు, రాజ్ కుమార్, తుమ్మ తిరుపతి, సాగర్ల శ్రీనివాస్, పుప్పాల రాజు, బొలుగొడ్డు శ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ప్రజల నడ్డివిరిచిన కేంద్ర బడ్జెట్



**ప్రజాపక్షం/ నర్సంపేట :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రజలను వంచన చేసి బడా కార్పొరేట్ శక్తులకు ఉడిగం చేసే విధంగా ఉందని, ప్రజలకు ఆసరాగా లేని బడ్జెట్ ప్రవేశపెట్టారని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్ నాయక్, సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి అన్నారు. కేంద్ర బడ్జెట్ నిరసిస్తూ శనివారం నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలి వద్ద బడ్జెట్ పత్రాలను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 202526 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదని కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. ఈ కార్యక్రమం లో ప్రజసంఘాల నాయకులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి భూక్య సమ్మయ్య, జిల్లా నాయకులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్, పుచ్చాకాయల కృష్ణ రెడ్డి, గడ్డమీద బాలకృష్ణ, కంది కొండ రాజు, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఆర్ యూనివర్సిటీలో ప్రారంభమైన సిఆర్ఎం 2025 సదస్సు

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** మండలంలోని అనంతసాగర్ లోని ఎస్ఆర్ యూనివర్సిటీలో శనివారం మెకానికల్ ఇంజినీరింగ్ డిపార్టుమెంటు ఆధ్వర్యంలో సాఫ్ట్ కంప్యూటింగ్ రిసెర్చ్ సొసైటీ సౌజన్యంతో రెండు రోజుల కాంగ్రెస్ ఆన్ సీఆర్ఎం 2025 సదస్సు ప్రారంభించారు. ఈ సదస్సును ముఖ్యఅతిథి నిట్ ప్రొఫెసర్ వాసు ప్రారంభించి మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రపంచంలో రోబోటిక్స్, కంట్రోల్స్ అంశాలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నట్లు తెలిపారు. వీటిపై ఎన్నో పరిశోధనలు జరుగుతున్నట్లు, యువ పరిశోధకులకు ఎన్నో అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఐఆర్ ఏఎంపీఆర్ఐ భోపాల్ సంటిస్ట్ డాక్టర్ దీపెన్ కుమార్ రజక్ మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రపంచంలో మెటల్ ప్రాసెసింగ్‌పై కంపోసిట్స్‌పై పరిశోధనలకు ఉన్న అవకాశాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జగదీష్ చంద్ బన్సాల్, ఎస్ఆర్ వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దీపక్ గర్గ్, ఎస్ఆర్ రిజిస్ట్రార్ డాక్టర్ అచనారెడ్డి, ప్రొఫెసర్, హెడ్ మెకానికల్ ఇంజినీరింగ్ డాక్టర్ పంకజ్‌కుమార్, డాక్టర్ లియో జోసెఫ్, డాక్టర్ సమైయ్య, సతీష్‌కుమార్, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ ప్రవీణదేవి, డాక్టర్ కుమార్ సౌరవ్, డాక్టర్ సుబోద్‌కుమార్, సందీప్, డాక్టర్ సంతోష్, డాక్టర్ శితెందుసోమ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** జనగామ జిల్లా పాలకుర్తిలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డి పోటీలు రఘునాథపల్లికి చెందిన కబడ్డి క్రీడాకారులు పోటీలో పాల్గొని ఆటలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తృతీయ బహుమతి గెలుపొందడం జరిగింది.ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు చేతుల మీదుగా క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేసి వారిని అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో కబడ్డి పోటీలలో మరిన్ని విజయాలు సాధించి రఘునాథపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడాకారులను పోత్సహించడంలో తానెప్పుడూ ముందుంటానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మినుముల వెంకట్ రెడ్డి, రఘునాథపల్లి కబడ్డి క్రీడాకారులు నవీన్, నాగరాజు, కుమార్, ప్రభాస్, రాజేష్, పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు




**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండల కేంద్రంలో న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్. పి. హెచ్. ఎస్.) లో చైల్డ్ ఫ్రెండ్లి లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ స్కీం లో బాగంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ, మోటర్ వెహికిల్ చట్టం గురించి,విద్యాహక్కు చట్టం గురించి ,బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి ,బాల కర్మికుల చట్టాల గురించి ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజకుమార్ ప్రధానోపాధ్యాయురాలు టీ. మంజుల, ఏళ్ల మధు సుదన్ వి. సాంబయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రామంజపూర్ ఆశ్రమ పాఠశాల తనిఖీ



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** వెంకటాపూర్ మండలంలోని రామంజపూర్ గిరిజన ఆశ్రమం పాఠశాలను స్థానిక తహసిల్దార్ గిరిబాబు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలు విద్యార్థుల చదువులను అలాగే విద్యార్థులకు పెట్టే భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆయన తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన వారిని వారికి ఉత్తమ బోధన జరిపి వారికి మంచి భవిష్యత్తు అందజేయాలని ఆయన తెలిపారు. విద్యార్థులతో కలిసి ఎమ్మార్వో భోజనం చేశారు.

## దుర్గమ్మ తల్లి పండుగ ఉత్సవాలకు శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం



**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలంలోని మైలారం గ్రామంలో ఫిబ్రవరి 13,14వ తేదీలలో జరుగనున్న శ్రీ దుర్గమ్మ పండుగ తల్లి ఉత్సవాలకు రావాలని కోరుతూ గ్రామానికి చెందిన ముదిరాజ్ కుల సంఘం నాయకులు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి శుక్రవారం హైదరాబాద్ ఆయన కార్యాలయం లో ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బోయిని కుమార్,ఉపాధ్యక్షుడు ఈర్ల మల్లయ్య,బోయిని కొమురయ్య, కార్యదర్శి బోయిని చిన్న కుమార్, కనుకుట్ల సోమయ్య, ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, కిరణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధం



**ప్రజాపక్షం/నెక్కొండ:** త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం కోసం ప్రభుత్వం అన్ని సిద్ధం చేస్తుంది. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండల ప్రజా పరిషత్ కి మండలంలోని 39 గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా ఎన్నికల మెటీరియల్ మొత్తం చేరుకుంది. ఎప్పుడు ఏ క్షణానైన ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుందో అనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయి అధికారులతో మండలలకి ఎన్నికల సామాగ్రి (మెటీరియల్) పంపింది. వరంగల్ జిల్లా నెక్కొండ మండల ప్రజా పరిషత్ కు శుక్రవారం జిల్లా స్థాయి అధికారులు పంపించిన ఎన్నికల సామాగ్రి (మెటీరియల్) చేరుకుంది.

## వేసవికాలంలో నీటిఎద్దడి రానివొద్దు

**ప్రజాపక్షం/దంతాలపల్లి:**రాబోయే వెసవికాలంలో మండలంలోని 17 గ్రామ పంచాయతిల్లో నిట్టి ఎద్ధడి రాకుండ చూడలని అర్‌డబ్ల్యుఎస్ ఎఈ ప్రదీప్ అన్నారు.శనివారం మండలంలోని బోడ్లడా గ్రామంలో పిడబ్ల్యూఎస్ ట్యాంకులను పైపులైన్లను,మంచి నిటి బావులను పరిశీలింబడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపివో అప్సర్ పాష,గ్రామ కార్యదర్శి విజయ్,వెంకన్న,తదితరులు పాల్గోన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత

- ఆపరేషణ్ స్మైల్ -XI లో 57 మంది బాల కార్మికులకు విముక్తి

- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



**ప్రజాఫక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక భాద్యత , బాలలను కార్మికులుగా పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు ఆపరేషన్ స్మైల్ XI లో 57 మంది బాలకార్మికులకు విముక్తి సందర్భంగా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ XI లో భాగంగా గత నెల రోజులుగా అనగా 01–01–2025 నుండి 31–01–2025 వరకు జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బందితో స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి అన్ని శాఖల సమన్వయంతో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి చేపట్టిన ఒక మహోత్తర కార్యక్రమమే ఆపరేషన్ స్మైల్ అని జిల్లా ఎస్పీ అన్నారు. ఇప్పటికి ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో బాల కార్మిక వ్యవస్థ ఒకటని, కార్మికులుగా పనిచేసే 5 నుండి 14 సంవత్సరాలలోపు పిల్లిల్ని బాల కార్మికులుగా పరిగణిస్తారన్నారు. పిల్లలు ఎవరైనా బాల కార్మికులుగా ఉన్నారంటే వారి ప్రాథమిక హక్కులను భంగం కలిగినట్లేనని పరిశ్రమలు ,వ్యవసాయం తయారీ ,మైనింగ్ నిర్మాణ రంగం , కార్మాగారాలలో ,హోటల్స్‌లో రైల్వే బస్‌స్టేషన్‌లలో బిక్షాటన మొదలైన రంగాలలో బాలలు కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. వారు పని చేసే చోట సరైన సమయానికి తిండి దొరకక పస్తులు, ఉంటూ రోగాపాలవుతున్నారని బాలకార్మిక రక్కసి కబంద హస్తాల నుంచి చిన్నారులకు విముక్తి కల్పించే లక్ష్యంతో 2014 నుండి ప్రతి ఏట జనవరిలో నెలలో ఆపరేషన్ స్మైల్ ను జులై నెలలో ఆపరేన్ ముస్కాన్ పేర్లతో బృహత్తర కార్యక్రమాలను వివిధ శాఖల సమన్వయంతో పోలీసు శాఖ పకడ్బందీగా అమలు చేస్తోందని అన్నారు. బాల కార్మికులను వని స్థలాల నుంచి తీసుకొచ్చి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నాయని మిస్సింగ్ కేసులను చేదించ తల్లిదండ్రుల చెంతకు చేరుస్తూ బాదిత చిన్నారులకు బాసటగా నిలిస్తూ పలు విదాలుగా బాలలకు అండగ ఉంటున్నామన్నారు.

# కెసిఆర్ చొరవతో... 36 మందికి సిఎం ఆర్ఎఫ్ చెక్కులు



**ప్రజాపక్షం/గజ్వేల్:** కెసిఆర్ చొరవతో నియోజకవర్గ పరిధిలోని 36 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరి కాగా, శనివారం వారికి రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ లోని కెసిఆర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించి ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చేందుకు కెసిఆర్ దృష్టి సారించి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. లబ్ధిదారులు మంజుల ప్రవీణ్, నెంటూరి కనకలక్ష్మి, రేఖ, సులేమాన్, స్వరూప, ఉప్పరి మల్లేష్, చిలకమ్మ, స్వప్న, రాములు, షబానా బేగం, సుష్మ, చీర్ల ఆంజనేయులు, మహిపాల్, నాగరాజు, జయ, సంజీవులు, స్వామి, బాదావత్ రాములు, స్రవంతి, కృష్ణారెడ్డి, మల్లేశం గౌడ్, సంతోష్, నక్కలపల్లి ఆంజనేయులు, సత్యనారాయణ తదితరులు కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు నవాజ్ మేరా, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, వేలూరి వెంకట్ రెడ్డి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, నేతలు రమేష్ గౌడ్, రవి, పంబాల శివ, ఉమర్, ఆహ్మాద్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వృద్ధురాలు మృతి

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** పురుగుల మందు సేవించి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన అల్లాదుర్గం మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మండల పరిధిలోని అప్పాజీ పల్లి గ్రామానికి చెందిన గుబ్బుల పోచమ్మ (75) గత కొన్ని రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతుందేదని నొప్పి భరించక శనివారం ఉదయం గుర్తుతెలియని పురుగుల మందు సేవించిందన్నారు. అపస్మారక స్థితిలో పోచమ్మ పడి ఉండగా గమనించిన కూతురు వెంటనే చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి 108 వాహనంలో తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. కూతురు లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

# మార్కండేయ జయంతి సందర్బంగా కళశాల ఊరేగింపు



**ప్రజాఫక్షం/ సదాశివపేట :** మార్కండేయ జయంతి సందర్భంగా లోపలి కోటలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాత్ ఆద్వర్యంలో లోపలి కోట హనుమాన్ మందిరం నుండి మార్కండేయ మందిరం వరకు మహిళలు సామూహిక కళాశాల ఊరేగింపు నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం అద్యక్షుడు మునిపల్లి విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మార్కండేయ జయంతి సందర్భంగా కళాశాల ఊరేగింపు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. మార్కండేయుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆ దేవుని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి రామకృష్ణ, నాగారం నిర్సింలు, గుణాల సత్యం పోల సురేష్ ,మునిపల్లి మనోహర్, గజం సురేష్ నాగారం పెంటయ్య, పోల మనోహర్, వెంకటేశం, పద్మ గణేష్, విశ్వనాథం ,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు కుట్టుమిషన్, ఫ్రిడ్జ్ అందజేత



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన నిరుపేదలకు గూడురు గ్రామానికి చెందిన హైకోర్టు సీనియర్ న్యాయవాది, శ్రీగురుపీఠం ఛైర్మన్ జిన్నారం శివకుమార్‌గౌడ్ శివ్వంపేటకు చెందిన ముద్దగల్ల సబితకు కుట్టుమిషన్, టిఫిన్ సెంటర్ నిర్వహకుడుకి ఫ్రిడ్జ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీగురుపీఠం ట్రస్టు ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా మునుముందు మంచి సేవ కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. మార్చి నెలాఖరు వరకు గూడురులో నిర్మించిన శ్రీగురుపీఠంలోని దత్తాత్రెయమహాస్వామి, సాయిబాబా ఆలయాలల్లో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీగురుపీఠం ట్రస్టు సభ్యులు సూర్యంకుమార్‌గౌడ్, నోముల హనుమంతుగుప్తా, సత్యనారాయణగౌడ్, బల్కంపేట భాస్కర్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు బహుకరిచిన ఎమ్మెల్యే



**ప్రజాఫక్షం/ సదాశివపేట :**ఎమ్మెల్యే చేజినియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులకు మెడల్స్ ,ప్రశంస పత్రాల బహుకరణ చేయించారు. విద్యార్థులకు ఐఐటి ,జేఈఈ, నీట్ ఓలింపియాడ్ జనవరి 25 పాఠశాల స్థాయి పరీక్ష పలితాలలో తరగతి వారిగా ప్రథమ ,ద్వితీయ స్థానాలు పొందిన ర్యాంకర్స్ కు స్థానిక ఎమ్మెల్యే చింతాప్రభాకర్ మెడల్స్ ,ప్రశంసా పత్రాలు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ జినియస్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఐఐటి,జెఈఈ, నీట్, ఓపింయాడ్ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నందుకు అభినందించారు. భవిష్యత్తుతో కూడా పాఠశాలలో అన్ని పోటీ పరీక్షలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముద్ద నాగనాథ్, కరస్పాండెంట్ రఘువర్ధన్, రెడ్డి,ప్రిన్సిపల్ ప్రణిత వైస్ ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందు జాగ్రత్తగా మంచినీటి సరఫరా లో భాగంగా స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 1 నుండి 13వ వరకు ఇట్టి కార్యక్రమాన్ని నిజాంపేట్ మండల వ్యాప్తంగా చేపడతామని అన్నారు. ఇందులో భాగంగా బచ్చు రాజు పల్లి గ్రామ పంచాయతీలో మిషన్ భగీరథ ఏఈ నక్క బిక్షపతి పంచాయతీ సెక్రెటరీ రాములు గ్రిడ్డు వాటర్ మెన్ ఇంట్రా వాటర్ మెన్ మిషన్ భగీరథ హెల్పర్ అందరూ కలిసి గ్రామాన్ని సందర్శించి ముందు జాగ్రత్తగా మంచినీటి సరఫరా లో ఎటువంటి లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఏఈ సూచనలు చేయడం జరిగింది.

# మెదక్ జిల్లాలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాజీనామా



**ప్రజాపక్షం/రామాయంపేట,:** స్థానిక సంస్థల వేళ మెదక్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్‌షాక్ తగిలింది. ఇద్దరు ముఖ్య నాయకులు రాజీనామాతో ఆపార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలిందని చెప్పవచ్చు. మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ సరాపు యాదగిరి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు, తాజా, మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజులు బిఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు శనివారం విలేఖరుల సమావేశంలో ప్రకటించారు. మున్సిపాలిటి అభివృద్ధి కోసమే పార్టీని వీడి త్వరలో కాంగ్రేస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు ఆంజనేయులును కలువడం జరిగిందని వారు తమతో కలిసి పనిచేయాలని కోరడం జరిగిందన్నారు. వీరి వెంట చింతల యాదగిరి ఉన్నారు.

# శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి 24వ పవిత్రోత్సవం బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని ఆలయ పురోహితులు పంచాంగం వెంకటరమణ చార్యులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి 24వ పవిత్రోత్సవ బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం మాదిరిగానే మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలను చేపడతామన్నారు. సోమవారం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా చేపడుతామని ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామస్తులు అధి క సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు శ్రీకాంత్ చార్యులు, సుదర్శన చార్యులు, హరిప్రసాద్ చార్యులు, గ్రామస్తులు కంఠారెడ్డి చంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యాద గౌడ్, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ ప్రారంభం



**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ లో భాగంగా శనివారం స్నాక్స్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. పదో తరగతి చదివి విద్యార్థులకు గత కొంతకాలంగా ఉదయం సాయంత్రం పూట ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. కాగా ఫిబ్రవరి 1 నుండి మార్చ్ 20 వరకు విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా మొదటి రోజు విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశంతో బెల్లం పట్టీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్మాస్టర్ ప్రవీణ్, ఉపాధ్యాయులు యాదయ్య, వేణుగోపాల్ రెడ్డి, నాగరాజు, సిఆర్పి సత్యనారాయణ రెడ్డి, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/శివ్వంపేట :**శివ్వంపేట మండలంలోని గ్రామాల్లో రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పుష్పేందర్‌సింగ్ షెకావత్‌లు తెలిపారు. గ్రామాల్లో నీటి ఎద్దడి నివారించేందుకు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తమై పై అధికారులకు నివేదిక అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్‌గౌడ్, వీణ తదితరులు ఉన్నారు.

## వాహనం ఢీకొని వ్యక్తి మృతి..

**ప్రజాపక్షం/బెజ్జంకి:**ద్విచక్ర వాహనానికి గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యకి మృతి చెందిన సంఘటన మండల గుగ్గిళ్ళ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు..సోము కోమురయ్య (58) కూరగాయాలు అమ్ముతూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు.శుక్రవారం రేగులపల్లి గ్రామంలో కూరగాయాలు విక్రయించి తన ద్విచక్ర వాహనం టివిఎస్ ఎక్స్ఎల్ పై తిరుగు ప్రయాణంలో రోడ్డు దాటుతున్న క్రమంలో సిద్దిపేట నుండి కరీంనగర్ వైపు వెళ్ళే గుర్తు తెలియని వాహనం అతి వేగంగా వెనక నుండి ఢీ కొనగా కిందపడటంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు సోము మహేందర్ ఇచ్చిన పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

## తెలంగాణకు నిధులు కేటాయింపులో బీజేపి వివక్ష..

-సిద్దిపేట కాంగ్రెస్ అధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి



**ప్రజాపక్షం/బెజ్జంకి:**తెలంగాణపై బీజేపిది సవతి తల్లి ప్రేమే అని రాష్ట్రానికి నిధులు కేటాయింపులో బీజేపి వివక్ష చూపడం సరికాదని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.లోక సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని బీజేపి వారి కూటమి ప్రభుత్వాలకు పెద్ద పీట వేసిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పై నిత్యం అసత్య ఆరోపణలు చేసే బీజేపి నాయకులకు చిత్త శుద్ది ఉంటే రాష్ట్రానికి రావల్సిన వాటాను తెచ్చి చిత్తశుద్దిని నిరూపించుకోవాలని అన్నారు.

## వ్యవసాయ శాస్త్ర వేత్తల చీడపురుగుల అవగాహన



**ప్రజాఫక్షం/ హత్నూరః** హత్నూర మండలం పన్యాల గ్రామములో ఏరువాక కేంద్రం సంగుపేట ,వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల శాస్త్రవేత్త ఆద్వర్యంలో వరి ,ఉల్లిగడ్డ, టమాటా ,మిరప పంటలపై రోగనిర్ధారణ క్షేత్ర సందర్శన నిర్వహించడం జరిగింది. ప్రధానంగా వరిలో చీడపీడల ,తెగుళ్ళ యాజమాన్య పద్ధతులు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వరి పంటలో అక్కడక్కడ కాండం తొలుచు పురుగు గాయ లక్షణాలు గమనించడం జరిగింది. నివారణకు ఎకరాకు కార్బోఫూర్యన్ 3జి గుళికలు 10 కిలోల ఇసుకలో కలిపి సమానంగా చల్లాలి అని తెలిపారు. ఉల్లి గడ్డ పంటలో తామర పురుగు నివారణకు పిప్రోనిల్ 2 మి.లీ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. ముఖ్యంగా టమాట పంట లో ఎక్కువగా ఆశించే పాముపొడ తెగు ళ్ళ నివారణకు థమో మిథాక్సమ్, 0.3 మీ.లీ లీటర్ నీటికి కలిపి సాయంత్రం వేళలో పిచికారి చేయా లన్నారు. ప్రస్తుత వాతావరణ పరి స్థితుల దృష్ట్యా మిరప పంటలో పై ముడత కింద ముడత ఎక్కువగా ఆశించడం జరిగిందని రైతులు పురుగు ఉధృతిని బట్టి డైపిస్తూరాణ 1.25 లీ.లలీటర్‌కు నీటిని కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం సంగుపేట శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ, ( కోఆర్డినేటర్) సరిత శాస్త్రవేత్త ఉద్యానవన శాస్త్రం ,వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల శాస్త్రవేత టి శ్రీజయ మృతిక శాస్త్రం వ్యవసాయ విస్తరణ అదికారి రమేష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## 7న ఛలో హైదరాబాద్ వాల్‌పోస్టర్ విడుదల



**ప్రజాఫక్షం/ హత్నూరః** హత్నూర మండలంలోని ఎస్సీ వర్గీకరణ అమలుకై హైదరాబాదులో జరిగే వేల గొంతుల లక్ష డప్పుల మాదిగల భారీ సంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయుటకై శని వారం నాడు హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ ఎంఎస్పి జిల్లా కార్యదర్శి గందగళ్ళ ప్రసాద్ మాదిగ హాజరయ్యారు. ఈసందర్భంగా మహా ప్రదర్శన ర్యాలీ ఎల్బీ స్టేడియం నుండి పెద్ద అంబెద్కర్ వరకు కొనసాగుతుందన్నారు. ప్రతి మాదిగ బిడ్డ సంకన డప్పు వేసుకొని వేల సంఖ్యలో బయుల దేరాలని పిలుపు నిచ్చారు. ప్రపంచమే మాదిగల వైపు చూసేలా విదంగా మన డప్పు .. మన ఆట .. మన పాట .మన సంస్కృతిని ప్రపంచానికి తెలిసే విధంగా ప్రపంచ చరిత్రలో మేము మాదిగలము అనే విదంగా మన ప్రదర్శన ఉండాలన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం వేల గొంతుల నినాదం ఏకమవాలన్నారు అప్పుడే రేవంత్‌రెడ్డి సర్కార్ దిగివచ్చి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి జిల్లా అద్యక్షులు గంద గళ్ళ వీరయ్య, మాదిగ చిలిపి చెడు మండల ఇంచార్జీ అశిన్నోల్ల దుర్గ దాస్, మాదిగ చిలిప్ చెడ్ ఎల్లయ్య, మాదిగ నవీన్ ,మాదిగ కృష్ణ నాగేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు సకాలంలో అందించాలి..



**ప్రజాపక్షం/బెజ్జంకి:**విద్యార్థులకు కుల,ఆదాయ,నివాస తదితర ధృవీకరణ పత్రాలు సకాలంలో అందించాలని స్వేరోస్ నెట్వర్క్ జిల్లా అధ్యక్షులు ఉప్పులేటి బాబు అన్నారు.శనివారం మడల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బందికి స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో విద్యార్థి,ప్రజా సంఘాలతో కలిసి సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గురుకులాల్లో పాఠశాల అర్హత పరీక్షకు కావల్సిన ధృవపత్రాల కోసం విద్యార్థుల తల్లిదండ్రులను నిబంధనల పేరుతో కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాయాపన చేయకుండా వెంటనే విద్యార్థుల ధృవీకరణ పత్రాలను తల్లిదండ్రులకు అందించాలని డిమాండ్ చేవారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ నెట్వర్క్ రాష్ట్ర కార్యదర్శి బొర్ర సురేష్,మాజీ జిల్లా అధ్యక్షులు బోనగిరి ప్రభాకర్,సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్,ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు దొంతరవేణి మహేష్,సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్,ఎమ్మార్పీస్ మండలాధ్యక్షులు వద్లూని పర్శరాములు,నాయకులు రాజ్ కుమార్, శ్రీనివాస్,నవీన్,భూమయ్య,బాలయ్య,రాజు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్మకందారుడికి ఐదేళ్లు జైలు శిక్ష

**ప్రజాఫక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** సంగారెడ్డి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో 2009 లో ఐదు కిలోల గంజాయి అమ్మకాలు చేపడుతున పట్టుబడిన మహ్మమద్ అన్సారి అలియస్ బిలాల్ కేసులో సంగారెడ్డి పస్టు క్లాస్ అడిషనల్ జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి కి జయంతి ఐదేళ్ళ శిక్ష. రూ.25 వేలు జరిమాన విధించారు. వివరాల్లోకి వెళితే 2009 సంగారెడ్డి నవాబ్ గడ్డ ప్రాంతంలో రౌడి షీటర్‌గా ఉంటు గంజాయి అమ్మకాలు చేపడుతున్న మహ్మమద్ సమీ అన్సారీ అలియస్ బిలాల్ ను సంగారెడ్డి ఎక్సైజ్ ఎస్ హెచ్ (సీఐ) మదుబాబు ఐదు కిలోల గంజాయితో పట్టుకున్నారు. సీఐ మధుబాబు చార్జీ షీట్ వేయడం కేసును స్వయంగా విచారించడంతో నిందితుడికి శిక్ష పడింది. అప్పటి సంగారెడ్డి సిఐ మధు బాబు ఇప్పుడు దూల్ పేట ఎస్‌హెచ్‌ఓ గా పనిచేస్తున్నారు. సంగారెడ్డి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నుంచి నమోదు చేసిన మూడు కేసుల్లో శిక్షలు పడడం గమా నర్హం శిక్ష పడిన బిలాల్‌ను కోర్టు కానిస్టేబుల్ సిహెచ్ రాములు బిలాల్ జైలుకు తరలించారు. గంజాయి అమ్మకాలు చేపట్టిన వ్యక్తి ఐదేళ్లు శిక్షపడే విధంగా చార్జీ షీట్‌ను తయారు చేసిన సీఐ మధుబాబును ఎక్సైజ్ ఎన్ పోర్స్‌మెంట్ డైరెక్టర్ వి. బి కమలాసన్ రెడ్డి అభినందించారు.

## అను ఫ్యాషన్స్ వస్త్రదుకాణం ప్రారంభించిన ఝాన్సిరెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలో అమరావతి సందీప్ అనూషల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన అను ఫ్యాషన్ వస్త్రాలయంను కాంగ్రెస్ పార్టి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వస్త్ర దుకాణం అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అద్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు జలగం కుమార్, కమ్మగాని నాగయ్య, గోనె మహేందర్‌రెడ్డి, బిర్రు సోమేశ్వర్, బొమ్మగాని భాస్కర్, గాదెపాక భాస్కర్, శ్రీనివాస్, చంద్రయ్య, భార్గవ్, రమేష్, పన్నీరు వెంకన్న, యాక సోమయ్య, ఎల్లయ్య, సంపత్, సందీప్, ఆకుల నాగరాజు, సునీల్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** పద్మశాలిల కులదైవం మార్కండేయని పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు వల్లందేసి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని పద్మశాలి భవన్ లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పద్మశాలి లందరూ ఐక్యతతో రాజకీయ, ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు తూర్పు నాగేష్, సంఘం బాధ్యులు కొడపాక శివశంకర్, పల్లె లక్ష్మణ్, బద్దపురం సంగమేశ్వర్, పడిగే కిష్టయ్య, యుగేందర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి సిఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిది

మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్

**ప్రజాపక్షం/వెల్దుర్తి:**ఆపదలో ఉన్నవారికి సీఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిదని మెదక్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ అన్నారు. శనివారం వెల్దుర్తి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లుకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ద్వారా మంజూరైన 60000 సీఎంఆర్ఎఫ్ చెక్కును కోదండ కృష్ణ గౌడ్ లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మోహన్ రెడ్డి. బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు శాకారం శ్రీనివాస్ గౌడ్, నాయకులు తోట నర్సింలు, చిన్నింగి కిష్టయ్య, నాళ్ళ చెరువు శ్రీనివాస్ గౌడ్, జగ్గా అశోక్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట పెద్దమ్మ దేవాలయంలో ప్రేమ పెళ్లి..



**ప్రజాపక్షం/రామాయంపేట,:** రామాయంపేట పట్టణంలోని పెద్ద మ్మ దేవాలయం వద్ద శనివారం ప్రేమ వివాహం జరిగింది. ఇరు కుటుంబాల కథనం ప్రకారం చేగుంట మండలం ఇబ్రహింపూర్ గ్రామానికి చెందిన మామిడాల వినయ్, రామాయంపేట పట్టణానికి చెందిన మగ్రికింది రేవతి గత రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. అప్పటి నుండి వినయ్ నుండి సరైన స్పందన లేకపోవడంతో రేవతి పోలీసులను ఆశ్రయించింది. ఇరు కుటుంబాల సభ్యులను పిలిచి ఎస్ఐ బాల్‌రాజ్ కౌన్సిలింగ్ చేయగా ఇరు కుటుంబాల ఒప్పందం మేరకు పెద్దమ్మ దేవాలయం వద్ద వివాహం జరిపించారు.

## స్త్రీలను లైగింకంగా వేధిస్తే కఠినంగా శిక్షించబడుతారు

- జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి బి,రమేష్

**ప్రజాఫక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ,రాష్ట్ర న్యాయ సేవాదికార సంస్థ ఉత్తర్వుల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ,జిల్లా ప్రదాన న్యాయ మూర్తి జి భవాని చంద్ర సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి,రమేష్ ఈ రోజు జిల్లా పరిషత్ నందు పని ప్రదేశ్ లో లైగింక వేదింపులు నిరోదించు చట్టము పై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు నందు న్యాయ మూర్తి బి.రమేష్, ముఖ్య అతిథిగా పాల్గొని పిఓఎస్‌హెచ్ చట్టం 2013 పని ప్రదేశాలలో స్త్రీలపై లైగింక వేదింపులు జరప రాదని జరిపిన వారు కఠినంగా శిక్షించ బడుతారని ,మహిళా ఉద్యోగులు ,కార్మికులకు వారు పిర్యాదు ఇవ్వవచ్చునని తెలిపారు. ఈ సదస్సు నందు న్యాయమూర్తి బి.రమేష్, జడ్పి సీఈఓ జానకిరాంరెడ్డి, డిపిఓ సాయిబాబా ఉద్యోగులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామార్శించిన ఎన్‌హెచ్ఆర్‌సి సభ్యులు

ప్రజా పక్షం / హుస్నాబాద్: గత రెండు రోజుల క్రితం అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఉసాథిహామి పనిలో జరిగిని ప్రమాదంలో చనిపోయిన భాధిత కుటంబ సభ్యులైన కందారపు సరోజన, అన్నాజి మమత నివాసానికి జాతీయ మానవ హక్కుల కమీటి సభ్యులైన జిల్లా అధ్యక్షుడు పెందోట భుశంకరాచారి, మండల కన్వీనర్ వేల్పుల నాగార్జున ,పట్టణపు ఉపా అధ్యక్షులు శ్రీనివాస్, గడిపె సంపత్‌లు వారి కుటుబాలను పరమార్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అక్కన్నపేటలో 'కన్నారం' విలీనం




-38 గ్రామాలతో జిల్లాలోనే అతిపెద్ద మండలంగా గుర్తింపు

-మంత్రి పొన్నం పాలనలో వినూత్న మార్పులకు శ్రీకారం

**ప్రజాపక్షం/అక్కన్నపేటః** మూడు జిల్లాల సరిహద్దులను కల్గివుండి జిల్లాల పునర్వ్యస్థీకరణలో భాగంగా గత బీఆర్ఎస్ హయాంలో పరిపాలన సౌలభ్యం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన సిద్దిపేట జిల్లాలో నాడు 32 గ్రామాలతో పురుడోసుకున్న అక్కన్నపేట మండలంలో అధికార కాంగ్రెస్ చేపట్టిన ఏడాది పాలనలో స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ మండలంలో వినూత్న మార్పులు తీసుకువస్తూ ప్రజా సంక్షేమ దిశగా శ్రీకారం చుట్టారు..ఈ దిశగా మండలంలో గౌరవెల్లి ప్రాజెక్టు ముంపుకు గురైన గుడాటిపల్లి గ్రామాన్నీ తొలగించి ఇటీవలే మరో 6 గిరిజన తండాలను గ్రామ పంచాయ




తీలుగా ఏర్పాటు చేయగా, తాజాగా హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని కన్నారం గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు ఆ గ్రామాన్నీ అక్కన్నపేట మండలంలో విలీనం చేయనున్నట్లు అధికార వర్గాల విశ్వసనీయ సమాచారం.ఈ మేరకు మండల అధికార యంత్రాంగం 38 గ్రామాలతో కూడిన సమగ్ర వివరాలను జిల్లాలోనే అత్యంత పెద్ద మండలంగా ఆవిర్భవించిన అక్కన్నపేట మండల జనాభా 42,182 కల్గిన ఆమోద నివేదికను సిద్దిపేట జిల్లా పాలనా యంత్రాంగానికి సిఫారసు చేయగా రేపే అధికారిక ఉత్తర్వులతో మారనున్న మండల అధికార స్వరూపాన్నీ ఆమోదించనున్నారు.

## స్టూడెంట్స్‌ను అభినందించిన హరీష్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** దుబాయ్ దేశంలోని షార్జాలో జరుగనున్న ఇంట ర్నే షనల్ క్రికెట్ టోర్నమెంట్‌కు సిద్దిపేటకు చెందిన విరాట్ ఆనంద్ క్రికెట్ అకాడమీ వి ద్యార్థులు పవన సుత హను మా న్, లక్ష్మి మనికాంత్‌లు ఎంపికయ్యారు. ఈ సం దర్భంగా శనివారం మాజీ మంత్రి సిద్ది పేట ఎంఎల్ఏ తన్నీరు హరీష్‌రావు అకా డ మీ కోచ్ ఆనంద్‌తోపాటు,ఎంపికైన విద్యా ర్థుల ను అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

## గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** గౌడ ఐక్యసాధన సమితి రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు బూడిద ప్రశాంత్‌గౌడ్ చేతుల మీదుగా దేవరుప్పుల మండల కేంద్రంలోని గౌడ నాయకులచే శనివారం గౌడ ఐక్యసాధన సమితి నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షుడు తండా రమేష్‌గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు బసవ సోమనర్సయ్యగౌడ్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మొలుగూరి రమేష్‌గౌడ్, మొలుగూరి యాదగిరి గౌడ్, మొలుగూరి సోమనరసయ్య గౌడ్, బుర్ర శేఖర్‌గౌడ్, ఎల్లందుల భాస్కర్‌గౌడ్, ఘనగాని సోమన్న గౌడ్ పాల్గొన్నారు.

## పెద్ది కృష్ణమూర్తిగౌడ్ ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని బంజర గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవర వీరస్వామి తల్లి దేవర లచ్చుమ్మ ఇటీవల మృతిచెందగా పీఏసీఎస్ డైరక్టర్ పెద్ది కృష్ణమూర్తిగౌడ్ శనివారం వారి ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. వారి వెంట నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ ఉపా ధ్యక్షుడు ఉప్పుల సాయి ప్రకాశ్, ఉప్పుల అనిల్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు మహేందర్, రమేష్, శేఖర్, వీరన్న, నవీన్, నరేష్, కారుపోతుల నరేష్, సురేష్, మహేష్, వెంకటేష్, తదితరులున్నారు.

## సోనియా వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం



**ప్రజాపక్షం/అక్కన్నపేటః** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మొదలైన తొలిరోజు రాష్ట్రపతి ప్రసంగంపై అధికార,విపక్ష నేతల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్న నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ,రాహుల్ చేసిన వ్యాఖ్యలు వివాదస్పదంగా మారటంతో బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు శనివారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ మండలాధ్యక్షుడు రామంచ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు సోనియా దిష్టిబొమ్మ దహనం చేశారు.ద్రౌపదిముర్ముపై సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగాన్నీ,రాజ్యాంగ నిర్మాతను,రాజ్యాంగ వ్యవస్థలను,రాజ్యాంగం ప్రకారం నియమితులై అత్యున్నత పదవులను అలంకరించిన వ్యక్తులను ..అవమానించే సంప్రదాయాన్నీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనాది నుంచి కొనసాగిస్తున్నారని విమర్శించారు.దేశ అత్యున్నత పదివిని అలకరించిన ఆదివాసీ మహిళను అవమానిస్తారా..అని ధ్వజమెత్తారు.ఈ నిరసనలో పార్టీ అసెంబ్లీ కో కన్వినర్ జనగామ వేణుగోపాల్‌రావు,మండల ప్రధాన కార్యదర్శులు చెరుకు సంపత్,మడక రవికుమార్,మండల ఎస్టీ మోర్చా అధ్యక్షుడు సురేష్ రైనా,గిరిజన నాయకులు తిరుపతి నాయక్,సునావత్ మోహన్ నాయక్,మాజీ సర్పంచ్‌లు రవీందర్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

* ఓట్లు సీట్లు బిజెపి ప్రథమ ప్రాధాన్యత

*సిపిఐ జిల్లా కార్యదర్శిమంద పవన్

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మరో సారి తీరని అన్యాయం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి మందపవన్ అన్నారు. కేంద్రబడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక కేటాయింపులు ఏవి లేవన్నారు. బిహార్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అభివృద్ధి, ప్రత్యేక నిధుల కేటాయింపుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఐఐఎం ,ఐఐటి సైనిక్ పాఠశాల , కేంద్రవిద్యాలయాల రావాల్సి ఉండగా అవేమి పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 8 మంది బిజెపి ఎంపిలు కేంద్రంలో ఎన్టీయే ప్రభుత్వంపై వత్తిడి తేవటంలో విఫలమైనారన్నారు.అంకెలతో ఆదాయపు పన్ను మినహాయింపు మధ్యతరగతి పెద్ద ఊరట అని బిజెపి చేస్తున్న ప్రచారం అవాస్తమన్నారు. ఏపి పునర్విభజన చట్టం అమలుకు బిజెపి నిర్లక్ష్యం చేసిందని పేర్కొన్నారు. ములుగులోని తెలంగాణ గిరిజన విశ్వ విద్యాలయానికి అరకొర నిధులు కేటాయించటం తెలంగాణపై



బిజెపి సవతి తల్లి వైఖరికి నిదర్శనమన్నారు. ఆదిలాబాద్ లాంటి వెనుకబడిన జిల్లాలకు బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గెలిపించిన వెనుకబడిని జిల్లాలకు ప్రత్యేక నిధులు కేటాయింపులు, బిజెపి సవతి తల్లి ప్రేమ చూపించిందన్నారు. తెలంగాణ అభివృద్ధి పట్టని విధంగా ఓట్లు సీట్లు మాత్రమే బిజెపి ప్రథమ ప్రాధాన్యత కన్పించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 50 లక్షల 65 వేల కోట్ల భారీ బడ్జెట్ ప్రవేశపెట్టిన తెలంగాణకు ఒక్క పైసా కూడ ప్రత్యేకంగా కేటాయించకుండ అన్యాయం చేసిందన్నారు. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజలను మరోసారి నిరాశ పర్చిందన్నారు.

## పుల్లూరు బండ జాతర ఉత్సావాల్లో పాల్గొన్న హరీష్‌రావు

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** పుల్లూరు నరసింహ స్వామి గొప్ప మహిమాన్వితమని మాజీ మంత్రి హరీష్‌రావుఅన్నారు. పుల్లూరు బండ జాతర ఘనంగా జరిగిందని, వేలాది భక్తుల దర్శనంతో పునితమైందన్నారు. పల్లూరు నర్సింహంస్వామి క్షేత్రాన్ని 4 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. శనివారం సిద్దిపేట మండలం పుల్లూరు బండ జాతర చివరి రోజు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సుదర్శన హోమం పూర్ణహుతిలో పాల్గొని. నర్సింహస్వామికి మొక్కుబడులు చెల్లించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బండపైకి వాహనాలు వెళ్లేందుకు 35 లక్షలతో సిసి రోడ్లు నిర్మించినట్లు తెలిపారు.35 లక్షల టిటిడి నిధులతో దేవాలయాన్ని పునరుద్ధరింపచేసినట్లు తెలిపారు. 10 లక్షలతో ఆలయం చుట్టు షెడ్‌ను నిర్మించినట్లు తెలిపారు.బండపై శాశ్వత మంచినీటి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. 1.20 కోట్లతో మంచినీటి ట్యాంకును నిర్మించినట్లు తెలిపారు. పుల్లూరు బండ క్షేత్రాన్ని పర్యాటకంగా అద్యాత్మికంగా తీర్చిదిద్దుతామన్నారు.



**తొర్నాల పెద్దమ్మ ఆలయ ఉత్సావాల్లో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్‌రావు**

సిద్దిపేట రూరల్ మండలం తొర్నాలలో జరుగుతున్న పెద్దమ్మ అమ్మవారి ఉత్సాహాల్లో మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కాలంతో పనిలేకుండ కాళేశ్వరం నీళ్లతో రంగనాయక సాగర్‌తో పుష్కలంగాగోదావరి జలాలు వస్తున్నాయన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గోదావరీ జలాలతో గ్రామంలో మూడేండ్లుగా రెండు పంటలు పండిస్తున్నారన్నారు. అమ్మవారి దయ అందరిపై ఉండాలని , అందరికి మంచి జరుగాలని ఆకాంక్షించారు.

## ఇందూర్‌లో క్రికెట్ ప్రీమియర్ లీగ్...



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇందూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం ఇందూర్ ప్రీమియర్ లీగ్ ఇంటర్ లెవల్ క్రికెట్ టోర్నమెంట్‌ను కళాశాల ప్రిన్సిపాల్ విపి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేటలోని ఇంటర్మీడియట్ విద్యార్థులు,ఇందూర్ కళాశాల విద్యార్థులు కలిసి మొత్తం పది టీములు పాల్గొంటున్నారని తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్‌లో విన్నర్ జట్టుకు ఐదువేల రివార్డు,రన్నర్ జట్టుకు రెండువేల ఐదు వందలు,మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కు వెయ్యి రూపాయల రివార్డు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ బొడ్డు రఘు,ఫిజికల్ డైరెక్టర్ సంతోష్,సల్మాన్‌లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కోల్కొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వట్టిపల్లి కుమార్ తల్లి మల్లమ్మ మృతిచెందగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి ఇంటికెళ్లి భౌతిక దేహంపై పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా కడవెండి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకురాలు వసంత, రామరాజు పల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు దాసగాని ఐలయ్య మృతిచెందగా వారి మృతదేహాలకు నివాళులు అర్పించారు. ఆయన వెంట జిల్లా నాయకులు పళ్ల సుందర్‌రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, చింత రవి, ప్రభాకర్, మోహన్, ప్రవీణ్, ఎల్లేష్, మహేష్, యాకస్వామి, ఇంద్రస్వామి, ఎండీ కాసీం, కార్యకర్తలున్నారు.

## బిసి యుద్ధభేరి బహిరంగ సభకు భారీగా తరలిరావాలి

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** హన్మకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగే బీసీ రాజకీయ యుద్ధభేరి సభతో బీసీల సత్తా చూపించాలని జనగామ నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ ఇంచార్జి చిలువేరు లింగం పిలుపు నిచాచరు.ఈ సందర్భంగా చిలువేరు లింగం మాట్లాడుతూ తరతరా నుంచి అణిచివేతకు గురవుతున్న బీసీ కులాల హక్కుల సాధించడానికి మనమందరం ఒక తాటిపైకి వచ్చి హక్కులు సాధించుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లు పెంచి ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీలను తమ బానిసలుగా, సేవకులుగానే చూశారే తప్ప లీడర్లుగా గుర్తించలేదన్నారు.

## రుణాల దరఖాస్తు గడువు పొడగింపు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** దివ్యాంగులకు ఆర్థిక ప్రోత్సాహకం పథకం కింద జిల్లాలో గల దివ్యాంగులకు జీవనోపాధి అవకాశాలను కల్పించడం కొరకు రుణాలను వందశాతం రాయితీతో రూ.50వేలు చొప్పున 13 యూనిట్లు మంజూరు చేశారని జిల్లా సంక్షేమ అధికారిణి డి ఫ్లోరెన్స్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్హులైన దివ్యాంగులు tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ నందు దరఖాస్తు తేదీని ఈనెల 12వరకు పొడగించడం జరిగిందన్నారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ప్రజాపక్షం రిపోర్టర్ కు యాదవ సంఘం నాయకులు ఘన సన్మానం



**ప్రజాపక్షం/చిట్యాల:**మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన చిట్యాల ప్రజాపక్షం రిపోర్టర్ సీనియర్ పాత్రికేయుడు కాట్రేవుల ఐలయ్య యాదవ్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ జర్నలిస్టుగా అవార్డు పొందిన సందర్భంగా యాదవ సంఘం నాయకులు అభినందనలు తెలియజేస్తు శనివారం చిట్యాల ప్రెస్ క్లబ్ లో యాదవ సంఘం జిల్లా నాయకులు రాయకొమురు,చిట్యాల మండల అధ్యక్షుడు కాట్రేవుల కుమార్ యాదవ్, మర్రి నరేష్ యాదవుల ఆధ్వర్యంలో మండల జిల్లా యాదవ సంఘం నాయకులతో కలిసి శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. యాదవ సంఘం జిల్లా నాయకులు చిలుకల రాయకోమురు మాట్లాడుతూ అణగారిన బడుగు బలహీన వర్గాల సమస్యల పట్ల వార్తలను వెలికితీస్తూ బా సటగా నిలిచి ప్రభుత్వానికి చేరవేయాలని ఐలన్న ముందు ముందు మరిన్ని అవార్డులు అందుకోవాలని ప్రజాపక్షం పత్రికకు మంచి పేరు తీసుకురావాలని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ నాయకులు నక్క భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచ్ గజ్జి రవి యాదవ్, భాషబోయిన రాయకొంరు యాదవ్, యాదవ సంఘం మండల యూత్ ప్రధాన కార్యదర్శి వేముల హరీష్ యాదవ్, మండల నాయకులు వడ్నాల పర్వతాలు యాదవ్, మండల యూత్ ఉపాధ్యక్షులు బుర్రి రమేష్ యాదవ్, గొర్రె రాజయ్య యాదవ్, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు కంచర్ల తిరుపతి యాదవ్, కొత్తపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు చిగురు రాజ్ కుమార్ యాదవ్, డివిజన్ యూత్ కమిటీ కార్యదర్శి గుండెబోయిన రమేష్ యాదవ్, డివిజన్ కమిటీ నాయకులు కొండ కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** జనవరి 31న జనగామ జిల్లాలోని ప్రెస్టెన్ కాలేజీలో జరిగిన సాఫ్ట్ బాల్ సెలక్షన్‌లో మండలంలోని తిమ్మంపేట పాఠశాల విద్యార్థులు లకావత్ దీపిక, బుల్లె స్పందన నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ లోని మినీస్టేడియంలో ఈనెల 2న జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని హెచ్‌ఎం శారోన్, పీడీ హరిత తెలిపారు. ఈ సందర్భంగా తిమ్మంపేట పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల గ్రామస్థులు, ఉపాధ్యాయులు వారిని అభినందించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం వెంకటేశ్వర్లు, కృష్ణ, మోహన్, లక్ష్మిప్రసన్న, ఉదయశ్రీ, జ్యోతి, శిరీష, మాల్యా, మధుకర్, మహేందర్, హరి ప్రసాద్, జహీరుద్దీన్, తదితరులు విద్యార్థులు అభినందించారు.

## అండర్‌పాస్ నిర్మాణం చేపట్టాలి



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పట్టణంలోని హైదరాబాద్ ఎన్‌హెచ్ 163 రోడ్డు నుండి పసరమడ్ల బస్ స్టేజి వరకు నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు బాణాపురం వద్ద బీటీ రోడ్డును ఆనుకొని అండర్‌పాస్ బ్రిడ్జి ఏర్పాటుచేయాలని సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షలు శనివారం 9వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనులలో సవరణ చేయించి బాణాపురం వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఎం పట్టణ కమిటి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్, మండల కార్యదర్శి బోడ నరేందర్, సీపీఎం సీనియర్ నాయకులు రమావత్ మిట్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పుల్ల ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో డప్పుల పంపిణీ

### సినీగేయ రచయిత మిట్టపల్లి సురేందర్



**ప్రజాపక్షం/చిట్యాల:**మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమం లో ప్రతి గ్రామ గ్రామాన దళిత జాతి బిడ్డలు ప్రతి ఒక్కరు హాజరు కావాలి అని సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రం లో పుల్ల ఫ్యామిలీస్ సభ్యులు రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సంజీవ్ రావు, అల్ ఇండియా యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాదిగ జాతి బిడ్డలకు డప్పులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ హాజరై లక్ష డప్పులు వేలగొంతుల కార్యక్రమ సభకు ప్రతిఒక్క మాదిగబిడ్డ డప్పు సంకనా వేసుకొని హైదరాబాద్ వచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పుల్ల ఫ్యామిలీస్ సభ్యులు పుల్ల కొమురయ్య,కాకతీయ యూనివర్సిటీ పిహెచ్‌డి పుల్ల కుమార్, పుల్ల శోభన్ కుమార్, పుల్ల వర్షిత్, పుల్ల సతీష్ కుమార్, పుల్ల మల్లయ్య, పుల్ల రవితేజ, పుల్ల శైలందర్ హైకోర్ట్ అడ్వొకేట్ ఎం విగుణ, ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు పుట్ట బిక్షపతి, నేరెళ్ల ఓదెలు,ఎబి ఎస్ ఎఫ్ అధ్యక్షులు గోల్కొండ సురేష్, మాసు రమేష్, పాల శంకర్, మున్నూరు కాపు సంఘము కరీంనగర్ జిల్లా నాయకులు ఆడువాలా తిరుపతి పటేల్, గుర్రపు రాజేందర్ రాజమోగిలి డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇది కార్పొరేట్ల అనుకూల బడ్జెట్

### సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ 202526 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన రైల్వే మార్గానికి నిధులు ఇచ్చే మంజూరు చేయకుండా జిల్లా ప్రజలను మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం. బడా కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడే బడ్జెట్గా వున్నది. సామాన్య ప్రజలకు నేరుగా లబ్ది కల్పించేందు కు ఎటువంటి ప్రసంగమూ, పథకం లేదు. వేతన జీవులను పెద్దవత్తున సంతృప్తి పరుస్తామని చెప్పి ముష్టి వేసినట్లు ఊరట కల్పించారు. దేశ ప్రజల (కార్పొరేట్లు) బడ్జెట్ అని ప్రధాని మోడీ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా వున్నది. ప్రజావ్యతిరేకంగా వున్న బడ్జెట్ను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెల్పాలని సిపిఐ (ఎం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ పిలుపునిస్తుంది.

## పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాల పంపిణీ

ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని దర్దేపల్లి ఉన్నత పాఠశాలలో చదువుతున్నటువంటి పదవ తరగతి విద్యార్థులకు ఆల్ఇన్‌వన్ పుస్తకాలను అందజేశారు. శనివారం ఆ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు రాఘవరావు, పుల్లయ్యలు అందించిన వాటిని పాఠశాల హెచ్‌ఎం వెంకటేశం విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్, ఝాన్సీరాణి, శ్రీనివాసరావు, ఉప్పలయ్య, సోమ మల్లయ్య, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.




## రాష్ట్రపతిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై ప్రతిపక్షనేత సోనియాగాంధి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని అందుకు నిరసనగా బీజేపి మండల అద్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం రాజీవ్ చౌరస్తాలో సోనియాగాంధి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆ పార్టి జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ మాట్లాడుతూ పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం పట్ల సోనియాగాంధి, రాహుల్‌గాంధిలు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టి నాయకులు కమ్మగాని శ్రీకాంత్, రవికుమార్, అనిల్, రాజేష్, రాంబాబు, మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి, రమాకాంత్, రామారావు, వేల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వర్, సమ్మయ్య, యాదగిరి, పబ్బా సంతోష్, హరికృష్ణ, ఈర్ల రాజు, శ్రీను, మామిండ్ల వెంకన్న, మహేష్, శివ, రాజు, వంశి, ముకుందం, రాజు నాయక్, శంకర్ నాయక్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో తులాభారం



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** జఫర్‌గడ్ గ్రామం నందు గల శ్రీ వేల్పుకొండ లక్ష్మి నరసింహస్వామి దేవాలయం నందు స్టేషన్‌ఘనపూర్ మండలంలోని రంగరాయ గూడెం గ్రామానికి చెందిన కీ.శే. అయిత దాక్షాయనమ్మ కుటుంబ సభ్యులు అయిత వీరేశం, ఆయన మనువడు, కుమారుడు మోక్షిత్ లక్ష్మి నరసింహస్వామి ఆవరణలో వేదపండితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ తులాభారం నిర్వహించారు. తులాభారానికి 12కేజీల నాణాలతో తులాభారం చేయడం జరిగిందని, డబ్బులను స్వామివారి హుండీలో వేయడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం లక్ష్మి నరసంహస్వామి దేవుని కళ్యాణోత్సవాన్ని ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు సాకేత్, ప్రవళిక, అయిత వీరేశం, సాయి, రమేష్, అనిల్, బంధువులు పాల్గొన్నారు.

## మార్కండేయ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** పద్మశాలి కులస్థుల ఇష్టదైవమైన శ్రీభక్త మార్కండేయ జయంతి వేడుకలు శనివారం మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. స్థానిక పద్మశాలి సేవా సంఘం ఆద్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా పద్మశాలి భవన్‌లో శ్రీభక్త మార్కండేయ చిత్రపటానికి సంఘం ప్రతినిధులు, పద్మశాలి కులస్థులు పూలమాలలు వేసిభక్తి శ్రద్దలతో పూజలు జరిపారు. పిల్లపాపలతో మమ్మల్ని సల్లంగా చూడాలని, ప్రజలంతా సుభిక్షంగా జీవించేలా కరుణించాలని వేడుకున్నారు. అనంతరం పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి, అనుబంధ సంఘాల జిల్లా ,మండల ప్రతినిధులు బైరి వెంకటేశ్వర్లు, కన్న సోమశేఖర్, ఈరబత్తిని అంజయ్య, బైరి శ్రీనివాస్, మేక నరసయ్య, రవి, సోమశేఖర్, ఉపేందర్, ఆంజనేయులు, కృష్ణ, అంజయ్య, సత్యనారాయణ, మంగళంపల్లి వెంకటేశ్వర్లు, కోమటి దామోదర్, పాము నరసింహులు, ఈరబత్తిని విజయ్‌కుమార్, బాలాజీ, దుస లక్ష్మణ్, ఈగ గణేష్, చింతల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి మహేందర్ రెడ్డికి సన్మానం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** 76వ గణతంత్ర దినోత్సవాలలో భాగంగా పాలకుర్తి లైన్ ఇన్స్‌పెక్టర్ మహేందర్‌రెడ్డి ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందినందుకు శనివారం టీఆర్‌వీకేఎస్ ఘనపూర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షుడు కె రాజలింగం అధ్యక్షతన జరుగగా ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి వేణుగోపాలరావు హాజరై మాట్లాడుతూ ఎన్పీడీసీఎల్ సీఎండి చేతుల మీదుగా తమ ఉద్యోగి అవార్డు అందుకోవడం మా సంఘానికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పి మహేందర్, ట్రెజరర్ ఎన్ సాయిలు, కంపెనీ నాయకులు సురేందర్‌రెడ్డి, నాగరాజు, ఎండీ నహీం, లక్ష్మారెడ్డి, బాలాజి, శ్రీనివాస్, సునీల్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## గంథాలయ సంస్థ చైర్మన్‌ను సన్మానించిన పీఏసీఎస్ పాలకవర్గం



**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన మారుజోడు రాంబాబును శనివారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ పాలకవర్గం అంతా కలసి కార్యాలయ ఆవరణలో రాంబాబును శాలువాతో ఘనంగా సన్మానించి వారు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ కంచనపల్లి సొసైటీ చైర్మన్ చీమలపాటి రవీందర్, వైస్ చైర్మన్ మూడ్ ధర్మ, సొసైటీ డైరక్టర్లు కావటి భాస్కర్ యాదవ్, అయిత జయరాములు, గూడెల్లి మహేష్, చల్లా దామోదర్‌రెడ్డి, ఇల్లందుల రవి, పసుల ఏలియా, ఇంచార్జి సీఈవో ప్రశాంత్, లోనె రవీందర్, తదితరులు పాల్గొన్నారు.